**SEMESTER-II**

**COURSE 2:** సాహితీ కుసుమాలు

| **Theory** | **Credits: 4** | **4 hrs/week** |
|---|---|---|

- **అభ్యసన లక్ష్యాలు**

యూనిట్ల సంఖ్య 5

పీరియడ్ల సంఖ్య: 60

1. ప్రాచీన తెలుగు సాహిత్యంలో ప్రసిద్ధమైన పురాణప్రక్రియ విశిష్టతను, తెలుగువారి జీవనవిధానంలో భాగమైన భాగవత కథామాధుర్యాన్ని తెలుసుకుంటారు. తెలుగుల పుణ్యపేటి అయిన పోతన రచనాశైలిని, తెలుగుభాషాభివ్యక్తి సౌందర్యాన్ని అవగతం చేసుకుంటారు.

2. తెలుగు కావ్యప్రక్రియా సౌందర్యాన్ని, కంకంటి పాపరాజు కవితావైశిష్ట్యాన్ని, రామాయణ రామణీయకతను తెలుసుకుంటారు.

3. తెలుగులో నవలాప్రక్రియను గురించి, ప్రసిద్ధ నవలా రచయిత అయిన కేశవరెడ్డి రచనాశిల్ప విశేషాలనూ గ్రహిస్తారు.

4. తెలుగులో నాటక ప్రక్రియ గురించి, జనరంజకమైన గురజాడవారి కన్యాశుల్క నాటక వైశిష్ట్యాన్ని అవగతం చేసుకుంటారు.

5. తెలుగువారి తరతరాల జానపద కళారూపాల ప్రాధాన్యాన్ని తెలుసుకుంటారు.

6. తెలుగులో ప్రసిద్ధమైన ఛందస్సు, అలంకారాల విశేషాలు తెలుసుకుంటారు.

## సాహితీ కుసుమాలు-పాఠ్య ప్రణాళిక

I. **గజేంద్రమోక్షం – పోతన -** *(ఆంధ్ర మహాభాగవతం – అష్టమస్కంధం – 86-105 పద్యాలు)*

("కలడందురు దీనుల యెడ ... నుంచి "వినువీథిం జనుదేర గాంచి రమరుల్..." అనే పద్యం వరకు)

- పోతన – కవిపరిచయం, రచనాశైలి
- గజేంద్రమోక్షం – పాఠ్యాంశం, సందేశం

II. **సీతాసాంత్వనం – కంకంటి పాపరాజు** – (*ఉత్తరరామాయణము – షష్ఠాశ్వాసము – 311 – 325 వరకు*)

( "యతి మూర్ధన్య .... ..." నుంచి "......తొల్లి బుధులాడిన మాటలు విన్నతెల్పెదన్" వరకు)

- కంకంటి పాపరాజు – కవిపరిచయం, రచనాశైలి
- సీతాసాంత్వనం – పాఠ్యాంశం, సందేశం

III. **'అతడు అడవిని జయించాడు'** (నవల – *సంక్షిప్త* పరిచయం) – **డా. కేశవరెడ్డి**

- డా. కేశవరెడ్డి – రచయిత పరిచయం, రచనాశైలి
- 'అతడు అడవిని జయించాడు' నవల – సారాంశం, సందేశం

IV. **'గురుశిష్యులు'** (*కన్యాశుల్కం నాటకం – ద్వితీయాంకం*)– **గురుజాడ వేంకట అప్పారావు**

- గురజాడ వేంకట అప్పారావు – రచయిత పరిచయం, రచనాశైలి

- ‘గురుశిష్యులు’ పాఠ్యాంశం – సారాంశం, సందేశం

**V. జానపద కళారూపాలు** (*ఆంధ్రుల జానపద విజ్ఞానం – జానపదకళలు*) **– డాక్టర్ ఆర్వియస్ సుందరం**

- రచయిత పరిచయం, తెలుగువారి జానపద కళారూపాల పరిచయం
- తోలుబొమ్మలాట, యక్షగానం, బుర్రకథ, కోలాటం & తప్పెటగుళ్ళు

**అలంకారాలు**

**అర్థాలంకారాలు** : ఉపమ, ఉత్ప్రేక్ష, రూపక, స్వభావోక్తి, అర్థాంతర న్యాస, అతిశయోక్తి, శ్లేష.

**శబ్దాలంకారాలు**: వృత్త్యనుప్రాస, ఛేకానుప్రాస, లాటానుప్రాస, అంత్యానుప్రాస

**ఛందస్సు**

**వృత్తాలు**: ఉత్పలమాల, చంపకమాల, శార్దూలము, మత్తేభము

**జాతులు** : కందం

**ఉపజాతులు** : సీసం, ఆటవెలది, తేటగీతి.

- <u>**ఆధార గ్రంథాలు/వ్యాసాలు**</u>

1. ఆంధ్ర మహాభాగవతం – బమ్మెర పోతన – తిరుమల తిరుపతి దేవస్థానం, తిరుపతి ప్రచురణ

2. ఉత్తర రామాయణము –కంకంటి పాపరాజు – సి.వి కృష్ణా బుక్ డిపో(1951), మద్రాసువారి ప్రచురణ .

3. అతడు అడవిని జయించాడు – డా. కేశవరెడ్డి (2015) – విశాలాంధ్ర ప్రచురణలు.

4. కన్యాశుల్కం – గురజాడ వేంకట అప్పారావు – జయంతి పబ్లికేషన్సు (1991)

5. జానపద కళారూపాలు – డా. ఆర్వియస్ సుందరం – పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం(2018), హైదరాబాదు.

- <u>**సూచించబడిన సహపాఠ్య కార్యక్రమాలు**</u>

1. పోతన పద్యరచనాశైలిని పరిశీలించడం, శబ్దాలంకార ప్రయోగాలను గుర్తించడం.
2. కంకంటి పాపరాజు రచనా శైలిని, పాత్రల మనస్తత్వ చిత్రణను పరిశీలించడం
3. తెలుగునవలా సాహిత్యంలో కేశవరెడ్డి నవల ప్రత్యేకతలను గుర్తించడం
4. ఈ పాఠ్యాంశం ఆధారంగా రంగస్థలంపై ప్రదర్శన చేయించడం, సామాజికాంశాలపై నాటికలను రూపొందించడం
5. స్థానిక జానపదకళారూపాలపై నివేదిక తయారుచేయడం, కళారూపాలను ప్రదర్శించడం

- <u>**అభ్యసన ఫలితాలు**</u>

ఈ కోర్సు విజయవంతంగా ముగించాక, విద్యార్థులు క్రింది అభ్యసన ఫలితాలను పొందగలరు.

1.భక్తితత్త్వాన్ని తెలుసుకుంటారు. పోతన రచనాశైలిని, తెలుగుభాషాభివ్యక్తి సౌందర్యాన్నీ అవగతం చేసుకుంటారు.

2. తెలుగు కావ్యప్రక్రియా సౌందర్యాన్నీ, కంకంటి పాపరాజు కవితావైశిష్ట్యాన్నీ, రామాయణకావ్యంలోని కరుణరసాత్మక సన్నివేశ చిత్రణను అర్థం చేసుకుంటారు.

3. ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకుంటారు.   జీవకారుణ్యభావనలను గ్రహిస్తారు.

4. విద్యావ్యవస్థలో ఎదురయ్యే సవాళ్ళను, మార్పులను, విద్యార్థుల వ్యక్తిగత వైవిధ్యాలనూ తెలుసుకుంటారు.

5. తెలుగువారి తరతరాల జానపద కళారూపాల ప్రాధాన్యాన్ని తెలుసుకుంటారు.

6. తెలుగులో ప్రసిద్ధమైన ఛందస్సు, అలంకారాల విశేషాలు తెలుసుకుంటారు.

- <u>ప్రశ్నాపత్ర నమూనా</u>

**అ-విభాగము**

సంక్షిప్త సమాధాన ప్రశ్నలు                5x4=20 మా.

కింది 8 ప్రశ్నలలో ఏవైనా 5 ప్రశ్నలకు సమాధానం రాయాలి.

అ. కంఠస్థ పద్యాలు (**పాఠ్యాంశాలనుంచి ఎంపికచేసిన పద్యాలు**)

ఆ. కవిపరిచయం

ఇ. ఛందస్సు

ఈ. అలంకారాలు

ఉ. చిన్న ప్రశ్న

ఊ. చిన్న ప్రశ్న

ఋ. చిన్నప్రశ్న

ౠ. చిన్నప్రశ్న

**ఆ - విభాగము**

వ్యాసరూప సమాధాన ప్రశ్నలు- ప్రతి యూనిట్ నుంచి తప్పనిసరిగా రెండు ప్రశ్నలు ఇచ్చి ఒక ప్రశ్నకు సమాధానం రాయమనాలి. మొత్తం ప్రశ్నలు 5.                5x10=50 మా

అ. ప్రతిపదార్థ పద్యాలు (అంతర్గత ఛాయిస్) (2-1)

I వ యూనిట్ నుంచి ఒకటి, III వ యూనిట్ నుంచి ఒకటి చొప్పున రెండు పద్యాలు ప్రతిపదార్థాలకోసం ఇవ్వాలి.

ఆ. I, II యూనిట్ల నుంచి (అంతర్గత ఛాయిస్) (2-1)

ఇ. III యూనిట్ నుంచి (అంతర్గత ఛాయిస్) (2-1)

ఉ. IV యూనిట్ నుంచి (అంతర్గత ఛాయిస్) (2-1)

ఊ. V యూనిట్ నుంచి (అంతర్గత ఛాయిస్) (2-1)